పత్రికా ప్రకటన

## 20 నెలల్లో బాలానగర్ ఫ్లైఓవర్ పూర్తి చేస్తాం- కేటీఆర్

హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా నగరంలో పలు మౌళిక వసతుల కల్పన తో పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఐటి, మునిసిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, వాణిజ్య శాఖామంత్రి కె.టి.రామారావు గారు అన్నారు. నర్సాపూర్ క్రాస్ రోడ్స్ నందు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. పిట్ట కథతోనూ, అభివృద్ధి కార్యక్రమాల వివరణలతో ఆయన ప్రజలను ఆకట్టుకున్నారు. ప్రసంగం ఆద్యంతం హర్షధ్వానాలతో కొనసాగింది.

హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు మంత్రి కేటీఆర్ గారు చెప్పారు. 387 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న బాలానగర్ ఫ్లై ఓవర్ పనులను 20 నెలల్లో పూర్తి చేసి ఆప్రాంత ట్రాఫిక్ సమస్యను కొంత వరకు తగ్గిస్థామని హామీ ఇచ్చారు. వీలైతే ఫ్లై ఓవర్ ను కుత్బుల్లాపూర్ వరకు పొడిగించే విషయాన్ని కూడా పరిశీలిస్తామని అంతకు ముందు ఎమ్మెల్యే వివేకానంద్ కోరికపై మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. విశ్వనగరంగా తీర్చి దిద్దేందుకు హైదరాబాద్ లో పలు మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. హెచ్ఎండీఎ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పలు ఫ్లై ఓవర్లను ఈ సంధర్భంగా ప్రస్థావించారు. అంబర్ పేట నుంచి 250 కోట్లతో ఒక ఫ్లై ఓవర్, ఉప్పల్ నుంచి నారాపల్లి వరకు మరో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను త్వరలో నిర్మించబోతున్నట్లు చెప్పారు. త్వరలో ప్యారడైజ్ నుంచి కొంపల్లి వరకు మరియు జూబిలీ బస్ స్టాండు నుంచి తూంకుంట వరకు రెండు స్కై వేలు నిర్మిచబోతున్నట్లు చెప్పారు. ఇందుకు మార్గ మధ్యలో ఉన్న భూములను రక్షణ శాఖ ఇవ్వటానికి సైద్ధాంతికంగా అంగీకారం తెలిపిందన్నారు. త్వరలో కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందని ఆ తరువాత స్కై వే లనిర్మాణం కోసం అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు.

నవంబర్ నెలాఖర్లో నాగోల్ నుంచి మియాపూర్ ల మధ్య మెట్రో రైల్ సేవలు ప్రారంభిస్థామని చెప్పారు. వచ్చే ఏడాది కల్లా మెట్రో రైలు మొదటి దశ పనులు పూర్తి అవుతాయని చెప్పారు. మెట్రో రైలు 2 వ దశ విస్తరణ కార్యక్రమాలపై కూడా ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ శివారు మున్సిపాలిటీల్లో ఇప్పటికే 3000 ల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకోసం రేపో మాపో మరో 10 వేల కోట్ల రూపాయలు విడుదల కానున్నాయని అన్నారు. హైదరాబాద్ లో రోడ్ల విస్తరణ కార్యక్రమం తోపాటు భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించాల్సి ఉందన్నారు. నగరంలో 2 సెంటీ మీటర్ల

వర్షం పడగానే రోడ్లన్నీ బురద మయం అవుతాయని మంత్రి చెప్పారు. డ్రైనేజీ కోసం 11000 ల కోట్ల రూపాయలు అవసరమని, ప్రణాళికా బద్ధంగా పనులు చేపడతామని చెప్పారు గత పాలకుల నిర్వాకం వల్లనే హైదరాబాద్ లో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. మూడేళ్ళలో అన్ని సమస్యలు తీర్చలేమని చెప్పారు. తెలంగాణ వస్తే అనర్థాలు జరిగిపోతాయని గత ముఖ్యమంత్రి కిరణ కుమార్ రెడ్డి చెప్పిన మాటలన్నీ అబద్ధాలని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు నాయకత్వంలోని తెరాస ప్రభుత్వం నిరూపించిందని ఆయన చెప్పారు. కరెంటు సమస్య, మంచినీటి సమస్య లాంటి మౌళిక సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ముందుంటుందని చెప్పారు. గత మూడేళ్ళలో ఎన్నడూ మహిళలు ఖాళీ బిందెల ప్రదర్శనలు చేయలేదని, అదే ఆంధ్రా వలస పాలకుల పాలనలో ఎండా కాలంలో ఎన్నోసార్లు మహిళలు బిందెలు తీసుకుని వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు బారులు తీసే దృశ్యాలు సాధారణంగా కనిపించేవని అన్నారు. హైదరాబాద్ కు మంచినీరు సమస్యను తీర్యటానికి శాశ్వత రెండు 10 టిఎంసీల రిజర్వాయలు కట్టడానికి ప్రణాళికలు రూపొందించామని, అయితే కాంగ్రెస్ నాయకులు కోర్టులో అనవర కేసులు వేసి కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా కేసీఆర్ నే ప్రజలు ముఖ్యమంత్రిగా ఎన్నుకోనున్నారని ఆయన చెప్పారు. ఈ విషయం క్రాంగ్రెస్ నాయకులందరికీ తెలుసునని చెప్పారు. తెలంగాణా రాష్ట్రం అభివృద్ధితో పాటు వివిధ రంగాల్లో దేశంలోని ఇతర 28 రాష్ట్రాలకంటే ముందున్నదని చెప్పారు. గత మూడేళ్ళలో రాష్ట్రానికి 70 వేల కోట్ల పెట్టుబడులతో 4100 ల కొత్త పరిశ్రమలొచ్చాయని, తద్వారా పత్యక్షంగా 2 లక్షల 30 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరికిందని, పరోక్షంగా మరో 4 లక్షల మందికి ఉపాధి లభించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఇండ్లనిర్మానాన్ని ప్రతిష్టాత్మంగా తీసుకుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో పేదలకోసం డబల్ బెడ్ రూం పథకాన్ని అమలు జరుపుతున్నదని చెప్పారు. అది నిరంతర ప్రక్రియగా సాగుతుందని, ఎవరూ తమకు ఇల్లు మంజూరు కాలేదని బాధపడ వద్దని చెప్పారు. అర్హులందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

కార్యక్రమంలో హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణా శాఖామంత్రి మహేందర్ రెడ్డి, పశు సంవర్ధక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, ఎం.పి. మల్లా రెడ్డి, శాశన సభ్యులు వివేకానంద రెడ్డి, మాధవరం కృష్ణారావు, డిప్టీ మేయర్ బాబా ఫసియోద్దీన్, హెచ్ఎండీఏ కమీషనర్ టి. చిరంజీవులు, స్థానిక కార్పోరేటర్లు మరియు తదితర నాయకులుపాల్గొన్నారు.

-----------------పిఆర్ఓ...హెచ్ఎండీఏ............